# గతస్మృతి

రచన:
శ్రీ జొన్నలగెడ్డ సత్యనారాయణ

ఆరోజు సోమవారం. ఊరంతా కోలాహలంగా ఉంది. పోలీసుల హడావిడిగా తిరుగుతున్నారు. స్టేషనువద్ద పెద్దలందరూ పూలమాలలతో రాబోయే 'ముఖ్యమంత్రి' ముకుందరావు' గారి కోసమై ఎదురుచూస్తున్నారు. 'ముకుందరావు' గారి స్పెషల్ ట్రయిను వేగంగా పరుగెత్తుతోంది. స్టేషన్ నాలుగైదు మైళ్ళ దూరం మాత్రమే.

ముకుందరావుగారికి గతస్మృతులు లీలగా గోచరించుతున్నాయి. తండ్రి కూలి. అయినా అందం, తెలివితేటలు అతని సొత్తు. మాధవయ్యగారింట్లో నౌకరుగా కుదిరాడు. అప్పట్లో చాలా యువకుడు. కూలివృత్తి మాని నౌకరు వృత్తి లభించింది. అంతేకాదు. ఆతని అందం నేర్పూ, మాధవయ్యగారి కూతురు 'కమల'ను వశపర్చుకొన్నాయి. అదంతా విధివిలాసం. సంఘం 'కమల'ను వెలివేసింది. ఆ కట్టుబాట్ల చక్రాలక్రింది నలిగి నేలకూలింది కమల. కానీ 'ముకుందాన్ని' ఈప్రపంచానికి వదిలిపోయింది. కమలపై నున్న ప్రేమ తండ్రిని పిచ్చివాడ్ని చేసింది. క్రమంగా త్రాగుబోతుగా మారిపోయాడు. అప్పట్లో ఊరికి కొంచెం దూరంలో తమ గుడిసె ప్రక్కనే ఉన్న 'సోమశేఖరం' అనే ఒక, నియోగి, బ్రాహ్మణమాస్టారు తనని ఆదరించారు. ఆయనకు ముగ్గురుకూతుళ్లు. అప్పట్లో చిన్నపిల్లలే. ఆయన దయవలనే తను 'మెట్రిక్' పరీక్ష ప్యాసయ్యాడు. సోమశేఖరంగారు సంఘాన్ని లెక్కచేసేవారు కారు. అందుకనే ఆయనకు ఆ ఊరివారి నిరాదరణ. చినిగిన చొక్కాలూ, పూరిపాక, గుడ్డిదీపాలు దిక్కు.

ఒకరోజు మాస్టారు ఇచ్చిన 'చీటీ'తో తను ఆ వూరికి స్వస్తిచెప్పాడు. ఆ చీటీ సహాయంతో కాలేజీ సీటు సంపాదించాడు. తదుపరి స్కాలర్ షిప్పులద్వారా బి. ఎ. ప్యాసయ్యాడు. పేరు పొందిన ఒక దినపత్రిలో సబ్ - ఎడిటర్ గా మారాడు. అదృష్టం, కృషి తన నీ స్థితికి తీసుకు వచ్చాయి. కానీ ఆరోజునుంచి తిరిగి నేటివఱకూ అంటే షుమారు పాతిక సంవత్సరాలవఱకూ ఈ వూరు, మేష్టారు తనకి గుర్తులేరు. తను ఎంత విశ్వాసఘాతకుడో. మాస్టారు ఎలా ఉన్నారో, అవును పాపం...చినిగిన చొక్కా, చేతికర్రా, ముక్కు పొడుంకాయీగంభీరమైన సంభాషణ,

అప్రయత్నంగా అయన కనుకొనకలనుండి అశ్రుబిందువులు రాలాయి...

అరెరె...ఆరోగ్యంగా లేదాండీ...డాక్టర్ డాక్టర్...అంటూ(పర్సనల్ శెక్రటర్) పి.ఎ. హడావుడిచేస్తూ రైలుపెట్టెలో చిందులు వేయసాగాడు...

కాదు ... కాదు ... గతం కన్నీరుగా జారిందీ...అన్నారు.

రైలు ఆగటం, ప్రజల జయజయధ్వానాలూ, పూలమాలల వేడుకలు, ఒక్కొక్కటిగా ముగిస్తాయి. కారులో నిలబడి ప్రజలకు నమస్కార, పుష్పాలు సమర్పించసాగారు. చాళులుతీర్చిన జనం జై, జైలుకొట్టుసాగారు.

కారు కుడివైపుకు మళ్ళింది ... అక్కడే, కాలంతోపాటు పరుగెత్తలేని ముసలి దానిలా, పూర్వ సంస్కృతికి చిహ్నంగా, 'మణిఅయ్యర్' హోటలు నిలచిపోయింది. తెల్లని జుట్టు, లుంగీ పంచె, వణుకుతున్న కంఠంతో, చేతులుజోడించి నమస్కరిస్తున్న 'మణి'కూడా కనపడ్డాడు. తన చిన్నతనంలో 'మణి అయ్యర్' ఇడ్లీలు తన ఆకలిని సంహరించి సహాయం చేసేవి.

తీసుకో ముకుందం, భగవంతుడివ్వాలి కానీ, రెండిడ్లీ లెక్కాఊ కానీ, అనేవాడు.

ముకుందా...నిన్ను చూస్తే పెద్ద గొప్పవాడివై పోయేలా దీర్ఘంగా ఆలోచిస్తూ ఉంటావు. నీ మొహం గంభీరంగా...

ఆ మాటలలోని నిజం తన కిప్పుడు తెలిసింది.

బాగున్నారా 'అయ్యరూ' అన్నాడు 'ముకుందంగారు'

ఎవరు బాబూ...నేనా... ఏంటో బాబూ ...నేను మీకు తెల్సా...

నేను, ముకుందాన్ని, సోమశేఖరం, పంతులు గారి...ఆయన మాటలు పూర్తవకుండానే...


ఆ! బాబూ...మీరా...ఎంత అదృష్టం...ఎంత అదృష్టం...బాబూ ... పంతులు గారంటుండేవారు....'ఈ ప్రపంచం.....ఎవరినైతే విస్మరించుతుందో.....వారే దీన్ని సంస్కరిస్తారని'...కానీ...బాబూ...ఆ మహాత్ముడు చనిపోయాడు బాబూ...దిక్కులేని చావు పొందాడు...ఆ తల్లి జబ్బుతోటి...ఆకూతుళ్ళు ఆత్మహత్యలతోటీ...అంటుండగానే ముకుందరావు కళ్ళు చెమర్చసాగాయి.

మేష్టారు...నా ఉన్నతి చూచేవారు మీరు పోయారా? అయ్యో మిమ్మల్ని కాపాడుకో లేకపోయానా...అంటూ ముకుందరావు నోరు పలుమార్లు గొణిగింది.

ఆయన ఇల్లు...ఇప్పుడు...

లేదు బాబూ...అక్కడే ఈ రోజు మీరు శంఖుస్థాపన చేయవలసి ఉంది. అక్కడే ఇప్పుడు కట్టబోతున్నారు కాలేజి.

ముఖ్య మంత్రిగారు కళ్ళు తుడుచుకున్నారు ఆయన కారు తిరిగి కదిలింది.


Manufacturing ¾ H.P. 20 H.P,—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P.3 Phase ½ HP. to 2 H.P.

*Dealers in Madras City:*—UNITED AGENCIES 96, Arminian Street, Madras-1.

POPULAR ELECTRICALS, 329, Thambu Chetty St., Madras-1

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai Agencies 24, Market Road, Secundarabad-3.

*Agents for Cuddapah Dt:*—

M/S. V. S. REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)

...దూరంగా...ఒక ముసలి వ్యక్తి కర్ర సహాయంతో వస్తున్నాడు. పోలీసులు...ఫో...ఫో అంటూ నెట్టి వేయసాగారు.

ఆయన...ఆయన...మాధవయ్యగారు... ముకుందరావు గభాలున కారు దిగి...ఆయన్ని పట్టుకొని, పడిపోయిన చేతికర్రను అందించాడు...

అయ్యా నేను...ముకుందాన్ని...

ముఖ్యమంత్రిగారు కాదా...మీరు మంత్రిమో...అనుకొన్నా అంటూ వణుకుతూ అడిగారాయన...

అవును...నేను ముఖ్యమంత్రి ముకుందరావుని...కమలమ్మ...కుమారుడిని...

ఆయన...ఆశ్చర్యపోయారు...తనలో తనే ...కమల...,కమల...కమల...కొడుకువా? ...అని గొణిగారు.

అవునండి తాతయ్యగారూ....అన్నారు, ముకుందరావు.

బాబూ...నీకు తాతయ్యనా...నీది ఎంత మంచిమనస్సు బాబూ, నా కూతురు...కమల ...దాని...కొడుకు...ముఖ్యమంత్రి...చాలు ...చాలు...అమ్మా కమలా...నీ కొడుకు... దేవుడమ్మా...దేవుడు కొన్ని కోట్ల మానవులకే నాయకుడు...మంత్రిగారూ... ఆ కాలం అటువంటిది...ఈరోజు...నా కమల...

విచారించకండి...నాతల్లి ఎక్కడున్నా... సంతోషించే ఉంటుంది...

'బళ్ళు ఓడలవుతాయంటా'రు....ఇదే.— ఇదే— అని వణుగుతూ...ముఖ్యమంత్రి పలుకులు వినకుండా ముందుకు వడి వడిగా—సాగిపోయాడు.

తదుపరి ముకుందరావు కాలేజీకి శంకుస్థాపన చేయటం.—. దానికి 'సోమ శేఖర పంతులు' కళాశాల అని పేరు పెట్టడం జరిగింది.

నిజమైన నాయకుడు (శ్రీ) ముకుందరావుగారింటో పత్రికలు పొగుడుతూ వ్రాశాయి.

ఈ కథ కేవలం ఊహాకల్పన— ఏ ఒక్కరికి సంబంధించినది కాదు—

---

(35-వ పేజీ తరువాయి)

దాకా 720 కిలోమీటర్ల పొడవున గొట్టాలు వేయబడ్డాయి. ఇదేవిధంగా నూన్మతి రిఫైనరీ నుండి సిలిగురిదాకా 430 కిలోమీటర్ల పొడవున గొట్టాలు వేయబడ్డాయి.

హాల్దియా రేవునుండి బరౌనీ, కాన్పూర్ ల వరకు సుమారు 1,209 కిలోమీటర్ల పొడవున పెద్ద పైపులైను ఒకటి వేయబడింది. త్వరలోనే దీనిని వాడడం ప్రారంభిస్తారు. హాల్దియా, బరౌనీ, కాన్పూరు లైనునుండి కలకత్తావద్ద వున్న మౌరీగ్రాంకు 65 కిలోమీటర్ల పొడవున త్వరలోనే బ్రాంచి లైనువేయబడుతుంది.

గుజరాతులో గ్యాసురవాణాకు కాంబేనుండి ధువరన్ దాకాను, అంకలేశ్వర్ నుండి ఉత్తరన్ దాకాను. అంకలేశ్వర్ నుండి బరోడాదాకాను పైపులైన్లు వేయబడ్డాయి. ఇవికాక అంకలేశ్వర్-కోయాలీల మధ్య ముడిచమురు పైపులైను, కోయాలీ – అహమ్మదాబాదు ల మధ్య పెట్రోలియం పదార్థాల పైపులైను వున్నాయి చమురుపరిశ్రమ నెలకొల్పిన ముఖ్యనిర్మాణాలలో ఇవి కొన్ని.